క్లుప్తంగా

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి



ధర్పల్లి: ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో బాలకృష్ణ అన్నారు. మండలంలోని మోబిన్‌సాబ్ తండాలో సోమవారం ఆయన పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ పరిశుభ్రత గురించి ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండడంతో దోమల వ్యాప్తి చెంది మలేరియా, డెంగీ ఇతర వైరల్ ఫీవర్స్ వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యలే శరణ్యం కాదు



నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు, యువత చిన్నచిన్న సమస్యలకు పరిష్కారమే లేదన్నట్లుగా, మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యలకు పాల్పడడం సరికాదని మానసిక వైద్య నిపుణుడు రవితేజ అన్నారు. నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం పురస్కరించుకొని వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రవితేజ మాట్లాడుతూ.. విద్యార్థులకు మానసిక ఒత్తిళ్లను తగ్గించుకోవడానికి, జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవడానికి మార్గాలను సూచించారు. మానసిక ఇబ్బందులకు గురైనవారు, ఏమి చేయాలో తోచని వారు 14416 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలియజేశారు. అనంతరం డీఎంవో తుకారాం రాథోడ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. డీహెచ్‌వో స్వామి సులోచన, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని సింగంపల్లి, కంజర్ గ్రామాల్లో అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, సిర్‌పూర్‌లో ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) డివిజన్ సహాయ కార్యదర్శి సీహెచ్ సాయాగౌడ్ డిమాండ్‌చేశారు. ఈమేరకు మోపాల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ఆయన పేదలతో కలిసి ధర్నా నిర్వహించి, తహసీల్దార్ రామేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. సాయాగౌడ్ మాట్లాడుతూ.. వెంటనే ప్రభుత్వం స్పందించి పేదల సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు దండు గంగమల్లు, నాయకులు మంగళ్‌పాడ్ నారాయణ, ఎర్రన్న, డప్పు గంగాధర్, దండు మహేష్, అమూల్య, లలిత, కర్క గణేష్, ఆయా గ్రామాల పేదలు పాల్గొన్నారు.

గ్రామాలకు బస్సుల ట్రిప్పులను పెంచాలి



సిరికొండ: గ్రామీణ ప్రాంతాలకు సరిపడ బస్సులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, వెంటనే బస్సుల ట్రిప్పులను పెంచాలని ప్రగతిశీల మహిళా సంఘం(పీవోడబ్ల్యూ) ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు రమ తెలిపారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలో వారు ప్రయాణికుల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. రమ మాట్లాడుతూ.. గ్రామాలకు తగినన్ని బస్సులను నడపకపోవడంతో విద్యార్థినులు, మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. వెంటనే సమస్యను పరిష్కరించాలన్నారు. నాయకులు లత, లక్ష్మి, మానస తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ అమలు చేయాలి



డిచ్‌పల్లి: ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానం అమలు చేయాలని దళిత వికాస సమితి నాయకులు కోరారు. ఈమేరకు వారు ఈనెల 1న ఆదిలాబాద్‌లో ప్రారంభించిన దళిత సమన్యాయం పాదయాత్ర సోమవారం మండలంలోని నడిపల్లి దళితవాడకు చేరుకుంది. యాత్రకు గ్రామ దళిత నాయకుడు రాజేశ్వర్ స్వాగతం పలికారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెర సిద్ధార్థ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానం అమలు చేయకపోవడంతో దళితులలో ఉన్న మూడు శాతం సంపన్న వర్గానికి చెందిన కుటుంబాలే రిజర్వేషన్ ఫలాలు పొందాయన్నారు. ఇప్పటికైన ఎస్సీ రిజర్వేషన్‌లో క్రిమిలేయర్ విధానాన్ని ఆమోదిస్తూ పార్లమెంట్‌లో చట్టం చేయాలన్నారు. నాయకులు చిట్ల గంగాధర్, నర్సయ్య, నడ్పి గంగాధర్, రాజన్న, రాములు, రాజు పాల్గొన్నారు.







నగరంలో నివాళులు అర్పిస్తున్న జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు, బీఆర్ఎస్ నేతలు.. శృతతరంగిణి కార్యాలయంలో.. బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

ప్రజాకవి కాళోజీ చిరస్మరణీయుడు

సాక్షి నెట్‌వర్క్: జనం కష్టాలే కవితలుగా, సమస్యలే సవాళ్లుగా అప్పటి పాలకులపై ధిక్కార స్వరం వినిపించిన ప్రజాకవి కాళోజీ చిరస్మరణీయుడు అని జిల్లా కవులు, రచయితలు అన్నారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో సోమవారం కాళోజీ జయంతి, తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండలాలు, గ్రామాల్లో కాళోజీ విగ్రహం, చిత్రపటాలకు రచయితలు, కవులు, భాషాభిమానులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అలాగే వివిధ స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు ఆధ్వర్యంలో కాళోజీ జయంతి, తెలంగాణ భాషా దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. విద్యాసంస్థల్లోనూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. కాళోజీ జీవితం, ఉద్యమ ప్రస్థానం, రచనలను కొనియాడారు. కార్యక్రమాల్లో ఆయా సంఘాల ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో..



మోపాల్ మండలంలో..



బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో..



సిరికొండ మండలంలో..

హిందూ ధర్మ పరిరక్షణకు కృషిచేయాలి



ఆలయానికి వెండి నెమలి తొడుగును అందజేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్, దాతలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): ప్రతిఒక్కరూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరశివారులోని బోర్గాం(పి)లోగల సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి వెండి నెమలి తొడుగును కోటగల్లికి చెందిన చింతకాయల రాజేందర్ (1.5 కిలోల వెండి), బోర్గాం(పి) గ్రామానికి చెందిన ఈగ రమేష్‌రెడ్డి (రూ.51,000) చేయించారు. సోమవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా వారు ఆలయానికి అందజేశారు. ధన్‌పాల్ మాట్లాడుతూ.. మనిషి ఎదుగుదలకు ఆధ్యాత్మికం ఎంతో అవసరమన్నారు. దాతలను ఎమ్మెల్యే ధన్‌పాల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అభినందించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఈగ శ్రీనివాస్‌రెడ్డి, చిట్టి సాయిరెడ్డి, పల్లె శ్రీనివాస్, ఎర్రన్న, దాసరి ఆనంద్, గంగదాస్, అరుణ్‌రెడ్డి, బీజేపీ నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, ఆనంద్, పవన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌రూరల్: మాల్లారం గ్రామ సమీపంలో గల లింగేశ్వరగుట్ట ఆశ్రమ వ్యవస్థాపకుడు పిట్ల కృష్ణమహారాజ్ జన్మదినం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణమహారాజ్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్, ఎమ్మెల్యే ధన్‌పాల్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

గణేశ్ మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలి

సుభాష్‌నగర్: వినాయక ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని నగర డీ–1, 2, 3 ఏడీఈలు చంద్రశేఖర్, తోట రాజశేఖర్, వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక మండపాల వద్ద కటౌట్స్, లైట్లు, మైక్ సెట్ ఏర్పాటు చేసుకునే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. విద్యుత్ సమస్యలు, అవసరాలు ఏమైనా ఉంటే సిబ్బంది సహకారం తీసుకోవాలని వారు కోరారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడొద్దు

మోపాల్: వినాయక మండపాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని సీఐ సురేష్‌కుమార్ సూచించారు. మండలంలోని మోపాల్, న్యాల్‌కల్, సిర్‌పూర్, తదితర గ్రామాల్లో సోమవారం వినాయక మండపాలను ఆయన సందర్శించారు. నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలుచేశారు.ఎస్సై యాదగిరిగౌడ్, సిబ్బంది ఉన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న రైతుకూలీ సంఘం నాయకులు

నిజామాబాద్ రూరల్: భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు, ఇళ్లను కోల్పోయిన ప్రజలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య అన్నారు. నగరంలోని సాయినగర్‌లో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, బాధితులకు తగిన పరిహారం అందించాలని కోరారు. నాయకులు కృష్ణగౌడ్, పర్వయ్య, రాజేశ్వర్ పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షల వెల్లువ





మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న గౌడసంఘ నేతలు.. ఇందల్వాయి కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌నాగారం/ఇందల్వాయి/ఖలీల్ వాడి: రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సోమవారం హైదరాబాద్‌లో జిల్లాకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, గౌడ సంఘ నేతలు వేర్వేరుగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించి, పలు విషయాలపై చర్చించారు. అలాగే బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు ఏబీ శ్రీనివాస్, మెండోరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యంరెడ్డి పాల్గొన్నారు.



బీసీ సంఘం ఆధ్వర్యంలో..



ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో..



సుదర్శన్‌రెడ్డిని సన్మానిస్తున్న పీసీసీ అధ్యక్షుడు

సంక్షిప్తం

పాఠశాలకు ప్రింటర్ అందజేత

ధర్పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గద్దం నిశాంత్‌రెడ్డి రూ.20వేల విలువగల ప్రింటర్‌ను విరాళంగా అందజేసినట్లు పాఠశాల హెచ్‌ఎం జ్యోతి తెలిపారు. పీఆర్‌టీయూ ప్రతినిధులు వెంకట్ రాజారెడ్డి, సతీష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుణాలు మాఫీ చేయడం అభినందనీయం

ఖలీల్‌వాడి: చేనేత కార్మికుల తీసుకున్న రూ. 30 కోట్ల రుణాలను ప్రభుత్వం మాఫీ చేయడం అభినందనీయమని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కోశాధికారి సిలివేరి గణేష్ అన్నారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన చేనేత మహాసభలో సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ ప్రకటించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు బకాయి ఉన్న రూ. 290 కోట్లను విడుదల చేసేందుకు అంగీకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

బ్రాహ్మణపల్లి సొసైటీ అధ్యక్షుడిగా నర్సారెడ్డి

జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణపల్లిలో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడి ఎన్నిక సోమవారం నిర్వహించారు. గ్రామానికి చెందిన కాట్‌పల్లి నర్సారెడ్డిని అధ్యక్షుడిగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మునిపల్లి సాయిరెడ్డి, గంగారెడ్డి, నర్సారెడ్డి, చిన్న సాయిరెడ్డి, సంజయ్, శ్రీనివాస్‌గౌడ్, కనక రవి, మాదరి స్వామి, తొర్లికొండ సాయిరెడ్డి, వినోద్, గంగారెడ్డి, మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

గురుకులాలు, హాస్టల్ పరిశీలన

మోపాల్: మండలంలోని రెసిడెన్షియల్ బాయ్స్, బీసీ వెల్ఫేర్ హాస్టల్‌ను సోమవారం ధర్మ సమాజ్ పార్టీ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రశాంత్ మహరాజ్ సందర్శించారు. విద్యార్థులకు మెనూ నాణ్యమైన భోజనాన్ని అందించాలని, పరిసరాల శుభ్రతను సిబ్బందిని కోరారు. నాయకులు గంగాధర్, ప్రవీణ్, మహేష్, అజయ్ పాల్గొన్నారు.

ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్‌లో సోమవారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ ఉమ్మడి కుటుంబాల ప్రాముఖ్యతను వివరించారు. చైర్మన్ సుంకం శ్రీనివాస్, డైరెక్టర్ స్వాతి, హెచ్‌ఎం అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ధర్పల్లి: మండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో షార్ట్‌సర్క్యూట్‌తో నష్టపోయిన బాధితులకు సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని నాయకులు తెలిపారు. ఆర్మూర్ బాలరాజ్, మల్లికార్జున్, చెలిమెల నర్సయ్య, శ్రీనివాస్, బాలయ్య, దినాకర్ ఉన్నారు.

13న జీపీ కార్మికుల ప్రాంతీయ సదస్సు

డిచ్‌పల్లి: నగరంలోని పోచమ్మగల్లి చౌరస్తా వద్ద గల ముదిరాజ్ సంఘం ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 13న జీపీ కార్మికుల ప్రాంతీయ సదస్సు నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన లేబర్‌కోడ్లను, మూడు క్రిమినల్ చట్టాలను రద్దుచేయాలని, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్‌చేయాలని సహా తదితర డిమాండ్లపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సదస్సుకు కార్మికులు హాజరై, విజయవంతం చేయలన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

సిరికొండ/ఇందల్వాయి: సిరికొండ మండలం గోప్యతండాలో ఇటీవల సంజీవ్ విద్యుత్ షాక్‌తో మృతి చెందగా, ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లె గ్రామానికి చెందిన గుర్రాల ప్రశాంత్ చెక్‌డ్యామ్‌లో పడి మృతి చెందారు. మృతుల గ్రామాల్లో సోమవారం నిర్వహించిన అంత్యక్రియల్లో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొని, బాధిత కుటుంబాలను పరామర్శించారు.నాయకులు భాస్కర్‌రెడ్డి, ముప్ప గంగారెడ్డి, బాకారం రవి, లింగారెడ్డి, శ్రీధర్, జగన్, నర్సారెడ్డి, వినోద్,లక్ష్మణ్,గౌస్,రాజేశ్వర్‌గౌడ్, నవీన్‌గౌడ్, సంతోష్‌రెడ్డి,సుధాకర్, మోహన్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



జక్రాన్‌పల్లి:మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను అధికారులు సన్మానించి, పత్రాలను అందజేశారు. ఎంఈవో శ్రీనివాస్, ఎంపీడీవో సతీష్ కుమార్, తహసీల్దార్ కిరణ్మయి, గోపి, రవీన్ ఉన్నారు.

కుక్కల బెడదను నివారించండి

నిజామాబాద్ రూరల్: నగరంలో వీధికుక్కల బెడదను పరిష్కరించాలని సారంగాపూర్ 13వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈమేరకు వారు సోమవారం నగర మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సారంగాపూర్ 13వ డివిజన్‌లో దాదాపు 500 వరకు వీధికుక్కలు ఉన్నాయని దీంతో చిన్నపిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పట్టించుకొని వీధి కుక్కల నుంచి ప్రజలను కాపాడాలని కోరారు.

వినాయక మండపాల వద్ద అన్నదానం



నగరంలోని మహాగణపతి ఆలయంలో అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



రామడుగు గ్రామంలో..



నగరంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని వినాయకుడి మండపాల వద్ద సోమవారం మండపాల నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. నగరంలో వివిధ రూపాల్లోని గణనాథుల విగ్రహాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. జిల్లాకేంద్రంలోని గణేశ్ మండపాలను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనను నిర్వాహకులు సన్మానించారు.




అంగడిబజార్‌లో ఆకట్టుకుంటున్న గణనాథుడు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గణేశ్ మండలి నిర్వాహకులు



శాస్త్రినగర్‌లో..




వినాయక్‌నగర్‌లో..



న్యూబ్యాంక్ కాలనీలో..



రైల్వే కమాన్ వద్ద..



అంబేద్కర్ కాలనీలో..



వినాయక్‌నగర్‌లో..



నగరంలోని కసాబ్‌గల్లిలో..

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,200	వెండి (కిలో)	86,500
22 క్యారెట్స్	68,450		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	15	30
బీరకాయ	35	50	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	30	50
జిర్నుకాయ	50	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	80	120	కరివేపాకు	40	60
మెంతికూర	80	120	చామగడ్డ	40	60
కొత్తిమీర	150	200	గోరుచిక్కుడు	30	50
పుదీనా	70	90	చిక్కుడుకాయ	60	90
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	35 చిన్నకథ(తెలుగు)-10.10
	సరిపోదాశనివారం-12.55,7.15,10.25
స్క్రీన్-2	గ్రేటెస్ట్(తెలుగు)-10.00,7.10, 10.35 35 చిన్నకథ(తెలుగు)-1.30, 4.20
స్క్రీన్-3	గ్రేటెస్ట్(తెలుగు)-12.40,4.10 35 చిన్నకథ(తెలుగు)- 7.40,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	35-చిన్నకథ(తెలుగు)-12.30 సరిపోతు శనివారం-3.35,10.30 స్త్రీ-2(హిందీ)-7.10
స్క్రీన్-2	ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)-10.30,2.15,6.00,9.45
స్క్రీన్-3	ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)-12.15 35-చిన్నకథ(తెలుగు)-4.00, 7.05,10.10
స్క్రీన్ -4	స్త్రీ-2(హిందీ)-1.10,4.25,10.15 స్పీడ్-220(తెలుగు)-7.40
లలితామహల్	సరిపోదా శనివారం (తెలుగు)
దేవి	ది గోట్(తెలుగు)
నటరాజ్	గబ్బర్‌సింగ్ (తెలుగు)
విజయ్	35 చిన్నకథ (తెలుగు)

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌నాగారం: నగరంలోని జిల్లా గ్రంథాలయం సంస్థ భవనంలో సోమవారం జన విజ్ఞాన వేదిక జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బాస రాజేశ్వర్, చెల్లిమెల రాజేశ్వర్(న్యాయవాదులు), అధ్యక్షుడిగా ఒమర్ అలీ (న్యాయవాది), ప్రధాన కార్యదర్శిగా పులి జైపాల్ (న్యాయవాది), కోశాధికారిగా ఖల్గె పండరి, ఉపాధ్యక్షులుగా చెలిమెల పద్మ, సుజన, శ్రీహరి ఆచార్య, తుక్కడి నారాయణ, నర్సయ్య, సత్యశోధక్, కార్యదర్శిలుగా కవిత, సంజీవ్, నర్సగౌడ్, ధర్పల్లి సాయికుమార్, ఆకాష్‌లు ఎన్నికయ్యారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలో విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 11గం.ల నుంచి 12గం. వరకు ఉమర్ మజీద్, సోనీ ఫంక్షన్ హాల్, రైల్వేలైన్ పక్కనగల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండబోదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.